www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:69 SUNDAY , JULY 19,2026 PAGES:8 COST: 4 /-
ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 69 ఆదివారం 19 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-

# తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలపై ఉక్కుపాదం..

## కఠిన చట్టానికి సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

హంసకలం వార్త : తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన





వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ మిగతా2లో



## 'ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క'..


**ఉద్యోగాలపై కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్**
**70 వేల ఉద్యోగాలపై బహిరంగ సవాల్**
**నోటిఫికేషన్లు కాదు.. లూటిఫికేషన్ జరుగుతోందని విమర్శ**
**హామీలు నెరవేర్చకపోతే యువతే తీర్పు చెబుతుందన్న వ్యాఖ్య**
**యువ సంగ్రామ సదస్సులో మాట్లాడిన కేటీఆర్**

హంసకలం వార్త :తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు. "ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. కాంగ్రెస్ ప్రభుత్వానికి మిగతా2లో

## తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగం సక్సెస్

**భారత అంతరిక్ష చరిత్రలో నవశకం..**
**స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం**
**భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్‌గా రికార్డు సృష్టి**
**శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్**
**'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం చారిత్రాత్మకం**
**ప్రధాని సందేశంతో పాటు పలు పేలోడ్లను కక్ష్యలోకి మోసుకెళ్లిన 'విక్రమ్-1'**

హంసకలం వార్త : భారత అంతరిక్ష రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశీయ ప్రైవేట్ స్పేస్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్-1' ఆర్బిటాల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని మిగతా2లో






## నా కుటుంబానికి పెద్దన్న అందెశ్రీ

హంసకలం వార్త :తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ స్మృతివనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని 2లో



## బండి సంజయ్, ఈటల మధ్య కుదిరిన సయోధ్య

హంసకలం వార్త : తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య మిగతా2లో


## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం

- ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామన్న కోమటిరెడ్డి
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని వ్యాఖ్య
- పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్న మంత్రి



హంసకలం వార్త :తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మిగతా2లో

## 72వ జాతీయ అవార్డులు




- 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- 'భ్రమయుగం' చిత్రానికి ఉత్తమ నటుడిగా మమ్ముట్టి ఎంపిక
- 'చందు ఛాంపియన్' చిత్రానికి కార్తీక్ ఆర్యన్ కు కూడా ఉత్తమ నటుడు అవార్డు
- ఉత్తమ తెలుగు చిత్రంగా నిలిచిన 'కమిటీ కుర్రోళ్లు'
- ఉత్తమ చిత్రంగా 'ఆర్టికల్ 370', ఉత్తమ నటిగా యామీ గౌతమ్
- 'పుష్ప 2', 'కల్కి', 'లక్కీ భాస్కర్' చిత్రాలకు పలు విభాగాల్లో అవార్డులు

## ఆయిల్ పామ్ రైతుల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలి



హంసకలం వార్త : కేంద్రంపై సంయుక్త ఒత్తిడికి దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖ రాశారు. ఆయిల్ పామ్ రైతుల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలని కోరారు. ప్రధాని మోదీని కలిసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలు వినిపిద్దామన్నారు. మిగతా2లో

## తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డులు



హంసకలం వార్త
వినియోగదారులు ఫోన్‌లో టి-రేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఓటీపీ ద్వారా రేషన్ కార్డును లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఎం-పిన్ క్రియేట్ చేసుకోవాలి. కొత్త రేషన్‌కార్డుల తయారీ ఖర్చు మొత్తాన్ని పౌర సరఫరాల శాఖనే భరిస్తుందని, కార్డుదారులపై ఎలాంటి ఆర్థిక..కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమవుతోంది. తెలంగాణ మిగతా2లో

హంస కలం వార్త
HAMSA KALAM VARTA
ఆదివారం 19 జూలై 2026

# తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలపై ఉక్కుపాదం..

తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# 'ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క'..

తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించా రు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు. "ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

# తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగం సక్సెస్

భారత అంతరిక్ష రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశీయ ప్రైవేట్ స్పేస్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్-1' ఆర్బిటాల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో వాణిజ్యపరంగా సొంతంగా ఆర్బిటాల్ రాకెట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించిన అతికొన్ని దేశాల సరసన భారత్ నిలిచింది.

'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ రాకను సూచిస్తుంది. తొలుత ఒక అంతర్గత సాంకేతిక సమస్య కారణంగా కొద్దిసేపు నిలిపివేసినా, ఆ తర్వాత రాకెట్ ప్రణాళిక ప్రకారమే నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లింది. రాకెట్‌కు సంబంధించిన నాలుగు దశలు అనుకున్నట్టుగానే పనిచేయడమే కాకుండా ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రక్రియ కూడా తొలి ప్రయత్నంలోనే విజయవంతమైంది. ఈ చారిత్రక విజయం స్కైరూట్ బృందంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**'విక్రమ్-1' ప్రత్యేకతలు**

దాదాపు ఏడు అంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను పూర్తిగా కార్బన్ కాంపోజిట్ మెటీరియల్‌తో నిర్మించారు. ఇది 350 కిలోల బరువున్న పేలోడ్లను భూమికి సమీపంలోని కక్ష్య (లో ఎర్త్ ఆర్బిట్)లోకి మోసుకెళ్లగలదు. ఈ రాకెట్‌లో ఉపయోగించిన ప్రొపల్షన్ సిస్టమ్స్, అధునాతన 3డి-ప్రింటెడ్ ఇంజన్లు, హై-పెర్ఫార్మెన్స్ సాలిడ్ రాకెట్ మోటార్లు వంటి కీలక భాగాలన్నింటినీ స్కైరూట్ సంస్థే స్వయంగా అభివృద్ధి చేసింది.

ఈ తొలి ప్రయోగంలో గ్రాహ స్పేస్, కాస్మోసర్ఫ్, డీక్యూబ్డ్ వంటి సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో పాటు, స్కైరూట్‌కు చెందిన 'స్కోప్' ప్రయోగాన్ని కూడా పంపించారు. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన వస్తువులను కూడా అంతరిక్షంలోకి పంపారు. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వదస్తూరితో రాసిన 'వందేమాతరం' పోస్ట్‌కార్డ్, ఇస్రో ప్రస్తుత, మాజీ చైర్మన్లు, భారత వ్యోమగాములు, స్కైరూట్ ఉద్యోగులు, పెట్టుబడిదారులు రాసిన సందేశాలు ఉన్నాయి.




ఈ విజయం కేవలం రాకెట్ పనితీరును నిర్ధారించడానికే పరిమితం కాదు. అంతరిక్ష రంగంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ సంస్థలకు కూడా తలుపులు తెరుస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఇది ఒక పెద్ద విజయంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా లభించిన కీలకమైన ఇంజినీరింగ్ డేటా, భవిష్యత్తులో విక్రమ్ సిరీస్ రాకెట్లను మరింత మెరుగుపరచడానికి, క్రమం తప్పకుండా వాణిజ్య ప్రయోగాలు చేపట్టడానికి స్కైరూట్‌కు సహాయపడుతుంది.

# రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం

తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రూ.184.15 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కీలక వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు లేని పేద ప్రజలు సొంతంగా పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. త్వరలోనే అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు రెండో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కోసం రూ.900 కోట్ల నిధులు మంజూరు చేయించామని, అందులో నుంచే పరిగి నియోజకవర్గానికి రూ.184.15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ మెరుగైతేనే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు ఉపాధి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తీరుతామని మాట ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి... నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

## తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డులు..

కొత్త రేషన్‌కార్డుల తయారీ ఖర్చు మొత్తాన్ని పౌర సరఫరాల శాఖనే భరిస్తుందని, కార్డుదారులపై ఎలాంటి ఆర్థిక..కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమవుతోంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్లకు పైగా కుటుంబాల కోసం క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన రేషన్ కార్డుల ముద్రణ ఇప్పటికే పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ కొత్త కార్డులను ఆయా జిల్లాలకు సైతం అధికార యంత్రాంగం చేరవేసింది. కార్డుల పంపిణీ తేదీని సీఎం రేవంత్ రెడ్డి ఖరారు చేయడమే ఆలస్యం. వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు అధికారులు. సీఎం ఖరారు చేసిన తేదీ నుంచి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి

**స్మార్ట్ కార్డులు అంటే ఏమిటి?**

ఇప్పుడు రాష్ట్రంలో అందించే కొత్త రేషన్ స్మార్ట్ కార్డులు క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఉంటాయి. ఫొటోపై కార్డు యజమాని పేరు, చిరునామాలు ఉంటాయి. సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలను కార్డుపై ముద్రించినట్లు సమాచారం. ప్రస్తుతం రేషన్ కార్డులు కాగితం రూపంలో ఉన్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇలా స్మార్ట్ కార్డు రూపంలో అందించడం మొదటిసారి. కార్డుపై క్యూఆర్ కోడ్ ప్రింటింగ్ చేసి ఉంటుంది. ఆ కోడ్‌ను స్కాన్ చేస్తే రేషన్ లబ్ధిదారులైన ఆ కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఇప్పటి వరకు బియ్యం, చక్కెర, గోధుమలు వంటి రేషన్ వస్తువుల్ని తీసుకున్న పూర్తి వివరాలు కనిపిస్తాయి.

## 'భారత్‌ను గర్వపడేలా చేశారు'...

భారత తొలి ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1 ప్రయోగం విజయవంతమైన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ స్కైరూట్ బృందానికి ఫోన్ చేసి అభినందించారు. సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో సంబరాలు జరుగుతున్న సమయంలో వచ్చిన ఈ కాల్‌లో యువ శాస్త్రవేత్తల కృషిని ప్రధాని ప్రశంసించారు. స్కైరూట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్‌తో మాట్లాడిన మోదీ.. "మీరు భారత్‌ను గర్వపడేలా చేశారు. భారత ఆశయాలను అంతరిక్షంలో నిలబెట్టారు. యువత కలలకు బలమైన పునాది వేశారు" అని అన్నారు. భారత యువతపై తనకున్న నమ్మకాన్ని ఈ బృందం నిజం చేసిందని కొనియాడారు. దీనికి పవన్ స్పందిస్తూ.. తమ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లు మాత్రమేనని చెప్పారు. దీనిపై మోదీ మాట్లాడుతూ.. భారత యువతను నమ్మితే అద్భుతాలు చేయగలరని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు. ఈ చారిత్రక క్షణంలో తాను కూడా భాగం కావాలనే ఉద్దేశంతోనే ఫోన్ చేసినట్లు చెప్పారు. 'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ మిషన్ స్కైరూట్ ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని, ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మోదీ ఆకాంక్షించారు. ఈ తొమ్మిది నిమిషాల సంభాషణలో భారత అంతరిక్ష రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లినందుకు బృందాన్ని అభినందించారు. ప్రయోగానికి ముందు ప్రధాని చేతిరాతలో పంపిన 'వందేమాతరం' సందేశాన్ని విక్రమ్-1తో పాటు అంతరిక్షంలోకి తీసుకెళ్లినట్లు పవన్ తెలిపారు. దీనిపై స్పందించిన మోదీ.. జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలిచే సందేశం కావడంతోనే ఆ పదాలను రాశానన్నారు. చివరగా "ముందుకు సాగండి... మరింత ఎత్తుకు ఎగరండి... నేను మీ వెంటే ఉంటాను" అంటూ స్కైరూట్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## నా కుటుంబానికి పెద్దన్న అందెశ్రీ

అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గడీల ముందు మోకరిల్లనని చెప్పిన కవి అందెశ్రీ ఎప్పుడూ దొరల గడప తొక్కలేదని, ఆయన గానంలో గొప్పతనం, సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి ఉందన్నారు. ఒకప్పుడు నిర్బంధానికి గురైన అందెశ్రీ పాటే నేడు తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం చారిత్రక విషయమని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అందెశ్రీని అవమానించిందని, అలాగే ప్రజాకవి గద్దర్‌ను ప్రగతిభవన్ ఎదుట ఎండలో నిలబెట్టిన ఘటనను కూడా సీఎం గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక్ చేయడం ద్వారా కోట్లు సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు.

## బండి సంజయ్, ఈటల మధ్య కుదిరిన సయోధ్య

తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. భేటీ అనంతరం మీడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక చొరవ చూపారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ రైతుల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలి

హైదరాబాద్, జులై 18: కేంద్రంపై సంయుక్త ఒత్తిడికి దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఆయిల్ పామ్ రైతుల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలని కోరారు. ప్రధాని మోదీని కలిసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలు వినిపిద్దామన్నారు. ఆయిల్ పామ్‌కు కనీస హామీ ధర రూ.25 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేదంటే క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పునరుద్ధరించాలన్నారు. దిగుమతి సుంకాల తగ్గింపుతో రైతులకు భారీ నష్టం వాటిల్లుతోందని మంత్రి తెలిపారు. దేశ ఆయిల్ పామ్ సాగులో 75 శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదే అని చెప్పుకొచ్చారు. రైతులకు స్థిర ఆదాయం కోసం కేంద్రం తక్షణ జోక్యం అవసరమన్నారు. వంటనూనెల స్వయం సమృద్ధి లక్ష్యానికి రైతుల రక్షణ కీలకమన్నారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు కలిసిరావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## 72వ జాతీయ అవార్డులు

భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం న్యూఢిల్లీలో ప్రకటించింది. 2024 సంవత్సరానికి గాను ప్రకటించిన ఈ అవార్డులలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి మరోసారి తన నటనతో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. 'భ్రమయుగం' చిత్రంలో ప్రదర్శించిన అద్భుత నటనకు గాను ఆయన ఉత్తమ నటుడిగా నిలిచారు. ఆయనతో పాటు 'చందు ఛాంపియన్' చిత్రానికి కార్తీక్ ఆర్యన్ కూడా ఈ పురస్కారాన్ని సంయుక్తంగా గెలుచుకున్నారు. ఉత్తమ నటిగా బాలీవుడ్ భామ యామీ గౌతమ్ (ఆర్టికల్ 370) ఎంపికయ్యారు. అదే సమయంలో, చిన్న సినిమాగా విడుదలై విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికై తెలుగు సినిమా గౌరవాన్ని ఇనుమడింపజేసింది. ఈ ఏడాది అవార్డులలో కంటెంట్ ఆధారిత చిత్రాలతో పాటు కమర్షియల్ చిత్రాలు కూడా సత్తా చాటాయి. బాలీవుడ్ చిత్రం 'ఆర్టికల్ 370' ఏకంగా మూడు ప్రధాన పురస్కారాలను కైవసం చేసుకుంది. ఈ చిత్రం ఉత్తమ చిత్రంగా నిలవడమే కాకుండా, ఇందులో అద్భుత నటన కనబరిచిన యామీ గౌతమ్‌ను ఉత్తమ నటి పురస్కారం వరించింది. ఇదే చిత్రానికి శశ్వత్ సచ్‌దేవ్ ఉత్తమ సంగీత దర్శకుడిగా ఎంపికయ్యారు. ప్రధాన పురస్కారాల విజేతలు: ఉత్తమ చిత్రం: ఆర్టికల్ 370 ఉత్తమ నటులు: మమ్ముట్టి (భ్రమయుగం), కార్తీక్ ఆర్యన్ (చందు ఛాంపియన్) ఉత్తమ నటి: యామీ గౌతమ్ (ఆర్టికల్ 370) ఉత్తమ దర్శకుడు: రాజ్‌కుమార్ పెరియసామి (అమరన్) ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం: కల్కి 2898 ఏడీ తెలుగు సినిమాకు అవార్డుల పంట ఈసారి జాతీయ అవార్డులలో తెలుగు చిత్ర పరిశ్రమ పలు విభాగాల్లో తనదైన ముద్ర వేసింది. 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తెలుగు చిత్రంగా నిలవడమే కాకుండా, ఈ చిత్రానికి పనిచేసిన పి. రవికుమార్‌కు ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు లభించడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో విడుదలై విజయం సాధించిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా ఎంపికైంది. దీంతో పాటు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ (నితిన్ జిహానీ చౌదరి) అవార్డును కూడా గెలుచుకుంది.

# సంపాదకీయం


## మళ్ళీ కాలుదువ్వుతున్న 'నాటో'

ఇటీవల అనేక సందర్భాల్లో నాటో మిలిటరీ కూటమి మధ్య ఐక్యత సన్నగిల్లిందన్న భావన అందరికీ కలిగింది. ఉదాహరణకు-- గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమిస్తామని అమెరికా అంటే.. నాటో కూటమిలో ఒక్క సభ్యదేశం కూడా అమెరికాను బలపర్చలేదు. పైగా సభ్యదేశాలైన జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్ దేశాల సైనికులు గ్రీన్‌ల్యాండ్‌లో దిగి డెన్మార్క్‌కు అండగా నిలిచారు. 'ఇరాన్‌పై దాడికి కలిసి రండి' అని ట్రంప్ పిలుపునిస్తే స్పెయిన్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్, యూకే తదితర నాటో సభ్య దేశాలు తమకేమీ సంబంధంలేదని అమెరికాను ఏకాకిని చేశాయి. నాటో దేశాల ఒప్పందంలోని 5వ ఆర్టికల్ 'అందరి కోసం ఒక్కరూ, ఒక్కరి కోసం అందరూ' అన్న హామీ ప్రకారం, ఈ దేశాలపై ఏ దేశం దాడి చేసినా మిగతా దేశాలన్నీ కలిసికట్టుగా ఆ దేశంతో యుద్ధానికి దిగాలి. కానీ ఇరాన్‌పై అమెరికా-- ఇజ్రాయెల్ తలపెట్టిన దాడికి మద్దతుగా ఈ ఆర్టికల్ అమలు కాలేదు. లోగడ ఇరాక్, అఫ్ఘానిస్థాన్‌లపై దాడికి నాటో దేశాలు తమతో కలిసివచ్చినట్టుగానే ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధానికి కూడా కలిసి వస్తాయని ట్రంప్ ఊహించుకొని చివరకు భంగపడ్డాడు. ఎవర్ని అడిగి యుద్ధం ప్రారంభించావని ట్రంప్‌ను నాటో దేశాలు నిలదీశాయి. దీంతో నాటో నిలువునా చీలిపోయిందనే అంతా అనుకున్నారు. కానీ ఇటీవల టర్కీలో జరిగిన నాటో శిఖరాగ్ర సమావేశం ఆ కూటమి మళ్లీ పటిష్ఠం అవుతుందన్న భావనను కలిగించింది. "మరింత బలమైన నాటోతో మరింత బలమైన ఐరోపా" అనే నినాదం నాటో 3.0 భావనను సాకారం చేయనుంది. దీని ప్రకారం, ఐరోపా తన రక్షణ బలాన్ని రష్యాకు వ్యతిరేకంగా పెంచబోతోంది. చైనాను ఎదుర్కోవడానికి అమెరికా తన బలగాలను ఆసియా పసిఫిక్‌లో కేంద్రీకరించబోతున్నది. ఇటీవల టర్కీలో జరిగిన 32 సభ్య దేశాల నాటో కూటమి 36వ శిఖరాగ్ర సమావేశంలో ప్రతి సభ్యదేశం తన సైన్యం కోసం స్థూల దేశీయోత్పత్తిలో 5 శాతాన్ని ఖర్చు చేయాలన్న ప్రతిపాదన వచ్చింది. అలాగే రష్యాకు వ్యతిరేకంగా 80 బిలియన్ల విలువ చేసే ఆయుధాల్ని ఉక్రెయిన్‌కు పంపాలని నాటో కూటమి నిర్ణయించింది. ఈ శిఖరాగ్ర సమావేశం కోసం ఎర్డోగాన్ ప్రభుత్వం టర్కీ రాజధాని అంకారాను దిగ్బంధించి, పదమూడు రోజుల పాటు అన్ని ప్రదర్శనలను నిషేధించింది. 225 మందిని అదుపులోకి తీసుకుని, 103 మందిని జైలులో పెట్టింది. సమావేశానికి ముందు మిత్ర దేశాల కంపెనీల మధ్య పదుల బిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా అధిక లాభాల వేటకు పరుగెత్తే ఆయుధ కంపెనీలకు పండుగే. రెండువేల కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల సుదూర క్షిపణులను నిర్మించడానికి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఈ సమావేశంలో 50 బిలియన్ డాలర్ల కార్యక్రమాన్ని ప్రకటించాయి. ఈ దూరం మాస్కోను లక్ష్యంగా చేసుకోవడానికే. సిటీ గ్రూప్, డాయిష్ బ్యాంక్, బీఎన్‌పీ పారిబాస్‌తో సహా కొన్ని బ్యాంకులు వీటి నిర్మాణం కోసం ఇప్పటికే 217 బిలియన్ డాలర్లను సమీకరించాయి. అదే సమయంలో అమెరికా బడ్జెట్ 850 బిలియన్ల యూరోలుగా ఉంది. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ 2030 నాటికి పునరాయుధీకరణ కోసం 800 బిలియన్ల యూరోలను మానవ విధ్వంసానికి పాల్పడే ఆయుధాలకు కేటాయించటానికి తహతహలాడుతున్నారు. నాటో కూటమి ఒకప్పటి సోవియట్ యూనియన్‌కు, సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా ఏర్పడి, ప్రచ్ఛన్న యుద్ధానికి, ఆయుధ పోటీకి కారణమైంది. 1989లో జీడీఆర్-- పశ్చిమ జర్మనీతో విలీనం సందర్భంగా గోర్బచెవ్--బుష్‌ల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది. దీని ప్రకారం, నాటో కూటమి తూర్పు ఐరోపాకు ఒక్క అంగుళం కూడా విస్తరించకూడదు. 1991 ప్రారంభంలో సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాలు పతనమైన తర్వాత రష్యా వార్సా సంధి కూటమిని రద్దు చేసుకుంది. కానీ, ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినా నాటో రద్దు కాలేదు. పైగా ఒప్పందాన్ని ఉల్లంఘించి రష్యాకు వ్యతిరేకంగా ఒకప్పటి తూర్పు సోషలిస్టు దేశాలకు నాటోను విస్తరించింది. కొన్ని బాల్టిక్ రిపబ్లిక్‌లు కూడా నాటోతో చేరాయి. ఇవన్నీ ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో అంతర్భాగంగా ఉండేవి. రష్యాలో బలహీనమైన ఆర్థిక వ్యవస్థతోపాటు, అప్పటి రష్యా అధ్యక్షుడు ఎల్సిన్ అసమర్థత కారణంగా నాటో చకాచకా పావులు కదిపి విస్తరించింది. ఇప్పుడది ఉక్రెయిన్‌ను అడ్డుపెట్టుకొని రష్యాను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోంది.


## నిరసన.. నైతిక బాధ్యత

సామాజిక కార్యకర్త, విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇరవైరోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆమరణదీక్షలో ఉన్నారు. ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించిందని, పదికేజీలకు పైగా బరువు తగ్గారని, దీక్షసాగితే కీలక అవయవాలపై దుష్ప్రభావాలు తప్పవని వైద్యబృందం హెచ్చరిస్తోంది. ఆయన ప్రాణానికి ప్రమాదం ఉన్నది కనుక, దీక్ష విరమింపచేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేస్తూ, ప్రతీ పౌరుడి ప్రాణమూ విలువైనదేనని, వాంగ్‌చుక్‌కు ప్రభుత్వ వైద్యులతో నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ, వైద్యపరమైన చర్యలన్నీ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఆయనతోపాటుగా ఆమరణదీక్షలో ఉన్న ముగ్గురు విద్యార్థినేతల ఆరోగ్యం బాగా దిగజారిందని, తక్షణమే దీక్షవిరమించాల్సిందిగా ఒకరిని వైద్యులు హెచ్చరించినట్టుగా వార్తలు వస్తున్నాయి. వాంగ్‌చుక్ మాత్రం తాను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోన గట్టిగానే ఉన్నానని హామీ ఇస్తున్నారు. సోమవారం శీతాకాల సమావేశాలు మొదలవుతున్న పార్లమెంట్ వరకూ కాంగ్రెస్ జనతాపార్టీ చేపట్టబోయే శాంతియుత ర్యాలీలో పాల్గొనేందుకు తాను కచ్చితంగా ఆ రోజువరకూ జీవించే ఉంటానని వాంగ్‌చుక్ విశ్వాసాన్ని ప్రకటించారు. తనను దీక్ష విరమించుకోవాలని ఒత్తిడి చేయవద్దని, సోమవారం నాటి ర్యాలీలో పాలుపంచుకొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వాంగ్‌చుక్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయన పక్షాన నిలవడానికి మహామహులెవ్వరికీ ధైర్యం లేకపోయిందని సోషల్ మీడియాలో విమర్శలు ఉన్నప్పటికీ, దీక్షాస్థలిని సందర్శించి మద్దతు ప్రకటిస్తున్న ప్రముఖులు, నేతలు లేకపోలేదు. కొందరు స్వయంగా వచ్చి సంఘీభావం ప్రకటిస్తే, బీజేపీ ప్రభుత్వ కఠినవైఖరిని పలు వేదికలద్వారా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. నీట్ వైఫల్యం మీద స్వయంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ, ధర్మేంద్రప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ, కాస్తంత ఆలస్యంగానైనా

# దళితబహుజన వాదానికి కొత్త పిలుపు






అడకత్తెరలో పోకచెక్క అనే సామెత ఉంది. ముందు నుయ్యి, వెనుక గొయ్యి అనే సామెత కూడా ఉంది. ప్రస్తుతం ఈ సామెతలు అన్వయించే క్లిష్ట సందర్భంలో 'హిందూ దళిత బహుజనులు' ఉన్నారు. దళిత బహుజన పౌరులందరూ నాస్తికులు కారు. వారికి మతం గురించిన ఆసక్తులు ఉంటాయి. వారు తమ మతాసక్తులు దెబ్బతినకుండా కాపాడుకోవడంలో ఏ తప్పూ లేదు. హిందూ దళిత బహుజనుల ఆసక్తులు రెండు: ఒకటి మతం, రెండు సామాజిక న్యాయం. కానీ హిందూ దళిత బహుజనులు ఈ రెండు ఆసక్తులనూ నెరవేర్చని రెండు భిన్న భావజాలాల మధ్య కొట్టుమి ట్టాడుతున్నారు. వాటిల్లో ఒకటి ఆరెస్సెస్ హిందూ భావజాలం, రెండవది లౌకికవాద నాస్తిక దృక్పథం. ఈ రెండు దృక్పథాలు వారిలోని ఒక ఆసక్తిని నెరవేరిస్తే, ఇంకొక ఆసక్తిని నెరవేర్చే పరిస్థితి లేదు. హింసను ఎదుర్కోవడం పట్ల గాంధీజీ జైనమత దృక్పథాన్ని ఆరెస్సెస్ భావజాలం నిరసిస్తుంది. మతం కంటే దేశానికే అగ్రతాంబూలం ఇస్తుంది. జైన, బౌద్ధ మతాలను భారతీయ మతాలుగా గుర్తిస్తోంది. మెజారిటీ ప్రజలైన హిందూ జాతి సాంస్కృతిక వైభవాన్ని గుర్తించి, వ్యక్తి సచ్ఛీలతకు, దేశభక్తికి పునాదులు వేస్తోంది. కానీ దళిత బహుజనుల సామాజిక న్యాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది. వర్ణధర్మాలను(వృత్తి ధర్మాలను) భగవద్గీత గుణకర్మలతో ముడిపెట్టింది కానీ, పుట్టుకతో(HereditaryProfession) ముడి ెట్టలేదు. ఈ విధంగా భగవద్గీతలో చెప్పినదే ఆధునిక చింతన కూడా! కానీ మధ్యయుగాలలో అమలైన 'ఏవతీవఎఖ్తీఏ ూతీశీటవంంఱశీఅ'ను మాత్రమే ఆరెస్సెస్ స్థిరీకరించే ప్రయత్నం చేస్తోంది. ఇది హిందూ దళిత బహుజనుల సామాజిక న్యాయానికి పెనుప్రమాదం! కాబట్టి హిందూ దళిత బహుజనులు ఆరెస్సెస్ వైపు మొగ్గుచూపడం ఆరోగ్యకరం కాదు. ఆరెస్సెస్‌లోగానీ, దాని అనుబంధ రాజకీయపార్టీ బీజేపీలోగానీ వారిమత, సాంస్కృతిక ఆసక్తులు నెరవేరుతాయి కానీ, సామాజిక న్యాయం సమకూరదు. ఇక రెండవది, లౌకికవాద నాస్తిక దృక్పథం. నాస్తికత్వం భౌతిక జీవితానికి తప్ప, అలౌకిక అన్వేషణకు ప్రాధాన్యం ఇవ్వదు, ఖండిస్తుంది కూడా. సెక్యులరిస్టులు కానీ, మార్క్సిస్టులు కానీ నాస్తికులైనవారు మతాన్ని అధ్యయనం చేయరు. అవసరం కూడా లేదు అనుకుంటారు. కానీ వీరికి మతం పట్ల గుడ్డి నిరాకరణ మాత్రం ఉంటుంది. ఇక్కడ ఒక ప్రమాదం పొంచివుంది. మతం గురించి తెలియనివాళ్లకు ఆ జాతి సంస్కృతి తెలియదు. సంస్కృతి తెలియనివాళ్లకు ఆ జాతి భావావేశాలూ అర్థం కావు. ఇటువంటి నాస్తిక మేధావుల మధ్య, వారి సంస్థలలో దళిత బహుజనుల మతభావాలు సహజంగానే దెబ్బతింటాయి. ప్రశ్నకు గురవుతాయి. దళిత బహుజనులకు తమ మతం పట్ల, తమ సంస్కృతి పట్ల ఉన్న భావావేశాలు, ఈస్థటిక్స్ నాస్తిక సమూహాల మధ్య సంతృప్తి పొందవు. ఈ విధంగా తమ సామాజిక న్యాయాన్ని విస్మరించిన ఆరెస్సెస్, బీజేపీ ఒకవైపు; తమ జాతినీ, సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసే నాస్తికవాదం మరొకవైపు-- ఈ రెండూ హిందూ దళిత బహుజనులకు ఆమోదయోగ్యం కాలేవు. ఈ క్రమంలోనే దళిత బహుజనులు ఈ రెండు భిన్నధృవాలకు మధ్యస్థంగా, స్వతంత్రంగా ఆలోచించక తప్పదు. ఆరెస్సెస్ శక్తులకు, నాస్తికవాద శక్తులకు దూరంగా తమ హిందూ దళిత బహుజన అస్తిత్వాన్ని ఆవిష్కరించుకోవాలి. దళిత బహుజనుల్లో కొందరికి హిందూ పదాన్ని జోడించడమే ఇష్టం ఉండదు. అందుకు క్రిస్టియన్, ఇస్లాం మేధావులకు, లౌకికవాదులు, మార్క్సిస్టులకు ఎవరి కారణాలు వారికి ఉన్నాయి. క్రిస్టియన్ మేధావులకు హిందూ దళితుల పట్ల అసహనం ఉండవచ్చు. హిందూ మతం వారిని గుళ్లకు దూరం చేసినా, ఊరి బయటకు తరిమినా ఇంకా ఆ మతాన్నే పట్టుకుని వేలాడుతున్నారని కోపం ఉండవచ్చు. ఈ కోపం సకారణమే. కాబట్టి మనం అర్థం చేసుకోనూవచ్చు. దళితులు, దళిత క్రిస్టియన్లు హిందూమతం పట్ల రియాక్షనరీస్‌గా మారడం సహజమే. అందుకు మనుధర్మ శాస్త్రమే కారణం. దీనిని హిందూ సమాజం బహిష్కరించవలసిందే! ముస్లింల రియాక్షన్‌కు సామాజిక దౌష్ట్యాలు కారణం కాదు. హిందూమతం పట్ల వారి రియాక్షన్‌కు వారు నమ్మిన ఇస్లాం మతగ్రంథాలే కారణం. ముస్లింలు-- హిందూమతంలోని అస్పృశ్యతను ప్రశ్నిస్తారు. వర్ణధర్మాన్ని ప్రశ్నిస్తారు. మనుధర్మ శాస్త్రాన్ని దండిస్తారు. బ్రాహ్మణాధిక్యతను ఎత్తిచూపుతారు. ఈ విమర్శలన్నిటినీ హిందూ దళిత బహుజనులు ఆహ్వానిస్తారు, ఆమోదిస్తారు కూడా! మైనారిటీ మతాలతో హిందూ దళిత బహుజనులు సహజీవనాన్ని కోరుకుంటారు. సహజీవనానికి అవసరమైన సంస్కరణలను ఆ మతాల నుంచి కూడా ఆశిస్తారు. ముస్లింలు యుద్ధ జిహాద్‌ను ఖండించాలని, ప్రపంచాన్ని ఇస్లాం రాజ్యంగా మార్చాలనే అప్రజాస్వామికతను ప్రశ్నించాలని, అన్యమతాల పట్ల కాఫిర్లు అనే శత్రుభావాన్ని విడనాడాలని.. హిందూ దళిత బహుజనులు కోరుకుంటారు. వర్తమానంలో హిందూ, ఇస్లాం శక్తులకు ఎవరి రాజకీయాలు వారికి ఉన్నాయి. ఎవరి వ్యూహాలు వారికి ఉన్నాయి. 2030 సంవత్సరం అంటూ ఒకరు, 2047వ సంవత్సరం అంటూ ఒకరు తమ వ్యూహాలు అమలు చేయబోయే కాల నిర్ణయాలు కూడా జరిగిపోతున్నాయి. ఈ ప్రమాదానికి విరుగుడు ఆరెస్సెస్, బీజేపీలు కాదు. నాస్తిక మార్క్సిస్టులూ కాదు. హిందూ, అబ్రహామిక్ మతాల మధ్య అపోహలు లేని సహజీవనమే ఇప్పుడు కావలసినది. ఇందుకు అనుగుణంగా ఎవరి మతాలను వారు సంస్కరించుకోవలె, శుభ్రపరచుకోవలె, ప్రజాస్వామ్యీ కరించుకోవలె! హిందూ దళిత బహుజనవాదం మధ్యయుగాల మతవ్యవస్థను నిరాకరిస్తుంది. తమ మతాన్ని ప్రజాస్వామ్యీక ీరించుకునేందుకు పోరాడుతోంది. బ్రాహ్మణాధిపత్యాన్ని అంగీకరించదు. అన్ని చారిత్రక కాలాల్లోనూ మతగ్రంథాలను కాపాడుతూ వచ్చిన బ్రాహ్మణుల చారిత్రక పాత్రను గుర్తిస్తుంది. దేశమా? మతమా? అంటే దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తుంది! మతాల పండుగల్లోగానీ, గుళ్లల్లో, దర్గాల్లో, చర్చిల్లోగానీ.. అన్ని మతాల ప్రజలూ పాల్గొనే ఒక మహత్తర సన్నివేశాన్ని కలగంటుంది. తమకంటే ఎక్కువగా అణగదొక్కబడిన పీడితుల ప్రయోజనాలకే పెద్దపీట వేయవలె. ఆ తరువాతే తమ ప్రయోజ నాలను గుర్తించుకోవలె. పీడనను నిర్వచించేది కులమూ కావచ్చు, కొన్ని సందర్భాల్లో ప్రాంతమూ కావచ్చు. పట్టణమూ, పల్లెటూళ్ల మధ్యగల అవకాశ వ్యత్యాసాలూ కావచ్చు. ఈ విశాల దృక్పథాన్ని కూడా హిందూ దళిత బహుజనవాదం ప్రోత్సహిస్తోంది. జాతీయ సంస్కృతిని పాటించడానికి ఏ మత సంస్కృతులూ, ఆచారాలూ అడ్డుపడే సందర్భాలు రాకూడదని కోరుకుంటోంది. పల్లె ప్రాంతాల్లోని మాదిగ, మాలల ఆధ్యాత్మిక హక్కుల పోరాటాన్ని మొదటి కార్యాచరణగా స్వీకరిస్తోంది. హిందూ దళిత బహుజనవాదం ఏకశిలా సదృశమైన మతాన్ని కోరుకోదు. వేదాలు, ఉపనిషత్తులు, శైవం, వైష్ణవం వంటి వాటిని కోరుకుంటుంది. ముక్కోటి దేవతలు, ఎల్లమ్మ, ముత్యాలమ్మ వంటి గ్రామదేవతలు, ఆదివాసీల దేవుళ్లు అన్నిటినీ హిందూ బహుళత్వంలో భాగంగా స్వీకరిస్తుంది. యోగులు, సాధువులు.. సూఫీలు, క్రిస్టియన్ సన్యాసులు.. అందరికీ పూజ్యభావంతో మోకరిల్లుతుంది. భారతీయ కులసమాజాన్ని ఒక ఆర్థికశాస్త్రంగా గుర్తిస్తుంది. తక్కువ కులాలకు తక్కువ ఆదాయ వృత్తులు, అగ్రకులాలకు ఎక్కువ ఆదాయ వృత్తులు సమాజంలో ఆర్థిక అగాథాలకు దారితీశాయని నమ్ముతుంది. మార్క్సిజాన్ని ఆర్థికశాస్త్రంగా పరిగణించి ప్రేరణపొందే అవకాశాలను పరిశీలిస్తుంది. ఆసక్తి ఉన్న హిందూ మేధావులకు ఇవన్నీ చర్చనీయాంశాలే. ముల్లాలు, పీఠాధిపతుల నుంచి కాకుండా ఒకనాటి మన దక్కన్ సంస్కృతి నుంచే స్ఫూర్తిని పొందుదాం. జనసామాన్యంలో మిణుకుమంటున్న సహజీవన కళను దేదీప్యమానం చేద్దాం. మన జాతీయ ఆసక్తులతో సంపూర్ణంగా ఐక్యం అవుదాం. హిందూ మతంలోని బహుళత్వం మాయం కాకుండా కాపాడుకునే బాధ్యత మన మేధావులదే!

# ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పి.జే.ఆర్ నగర్

( జూలై – 18– హంస కలంవార్త )



కాలనీలో నిర్వహించిన కార్యక్రమాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముకులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ చేపట్టిన సార్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో వారి పూర్తి వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కును పరిరక్షించుకోవటం మన భాధ్యత అని తెలిపారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులు కుడా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేసారు. ఇది మీ ఓటు హక్కును తీసివేయడానికి కాదు, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు సరైన వివరాలతో ఓటరు జాబితాలో ఉండేలా చేయడమే దీని ఉద్దేశ్యం అని అన్నారు. డివిజన్ లోని ప్రజలందరూ తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, "సార్" కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న సేవలు మరియు అవకాశాలను సద్వినియోగ పరుచుకోవటం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు అందరికి ప్రత్యేకంగా యువతకు తెలియజేయటం ఏమనగా, తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించండి, పేరు లేకపోతే వెంటనే నమోదు చేసుకోండి, వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే సవరించుకోండి,అలాగే మీ కుటుంబసభ్యులు, బంధువులు, ఇరుగు పొరుగువారు అందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా చైతన్యం కల్పించండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్, టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి , నాయకులు యాదగిరి గౌడ్, అశోక్ గౌడ్, అభిషేక్ గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, యలమంచి ఉదయ్ కిరణ్, మానేపల్లి సాంబశివరావు, దార్గుపల్లి ప్రభాకర్, కమ్మినేని వాసు,డివిజన్ నాయకులు నర్సింగ్ రావు, భాస్కర్, జి.రవి, నాగయ్య, ముజీబ్, షౌకత్ అలీ మున్నా, గణేష్, రాంచందర్, వేలు, సూర్యనారాయణ, రాందాస్, శ్రీను, మహ్మద్ రఫీక్, కురువ శ్రీను, సంగమేష్, అగ్ర వాసు, మహేష్, యాదగిరి, అంజలయ్య, చంద్రయ్,ప్రసాద్, నారాయణ, లక్ష్మణ్, రాజ్ కుమార్, పప్పు శ్రీను, రమేష్, విష్ణు, మల్లేష్, రాజు, నవాజ్, ఇంతియజ్, సురేష్, రాం రెడ్డి, గఫూర్, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, ప్రభాకర్, కిట్టు, పండు, అరుణ్, సందీప్, సుధాకర్, వెంకట్, అజయ్.మహిళలు సత్తూర్ శిరీష, రాజమణి, రమాదేవి, మణెమ్మ, లక్ష్మి, స్వప్న, సాలమ్మా, మమతా, శాంతి, అనుపమ, సి ఓ ముస్తఫా, బిఎల్ఓలు గణిత, రేణుక, సునీత,ఉమ్మ, ఫారజానా బేగం, వలి మదీనా, కృష్ణ రావు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్

( జూలై – 18– హంస కలంవార్త )



శేరిలింగంపల్లి నియోజకవర్గం మదీనాగూడ డివిజన్ పరిధిలోని మదీనాగూడ గ్రామం, సాయి కృప మరియు నైమిష అపార్ట్‌మెంట్లలో నిర్వహిస్తున్న ( సార్) కార్యక్రమంలో వి. జగదీశ్వర్ వెంట యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని, నియోజకవర్గ నాయకులు మరియు స్థానిక ప్రజలతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించాను. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ, ద్వారా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయి ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అవసరమైతే కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని లేదా వివరాలను సవరించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, రాంబాబు, సాయి యాదవ్, నాగేశ్వర్ రావు, బాలకృష్ణ, విష్ణు, యాదగిరి, నవీన్ యాదవ్, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆప్తమిత్రుడు, సోదర సమానుడు తమ్మినీడి సూర్య చంద్రశేఖర్ "మాతాపితలు"

( జూలై – 18– హంస కలంవార్త )



తమ్మినీడి రామలింగేశ్వర రావు శ్రీమతి తమ్మినీడి సూర్య కుమారి వివాహబంధంలోకి అడుగుపెట్టి 50 వసంతాలైన సందర్భంగా " కె.వి.హెచ్.బి 9వ ఫేస్ వినాయక మండపం" నందు నిర్వహించిన లక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణోత్సవం లో పాల్గొని, పెద్దలు తమ్మినీడి రామలింగేశ్వర రావు ని శ్రీమతి తమ్మినీడి సూర్య కుమారి ని పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి వారిరువురి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది. ఇటువంటి స్వర్ణోత్సవ వివాహ వేడుకలు జరగడం నేటి యువ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని, భారతీయ కుటుంబ వ్యవస్థ పటిష్టత తెలుపుతుందని ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తపరచడమైనది. మనుమలు, మనుమరాలు, తమ్మినీడి–చిలుకూరి సోదర సోదరీమణుల సమక్షంలో ఈ వేడుక నిర్వహించిన వారి కుమారులు శ్రీ తమ్మినీడి సూర్య చంద్రశేఖర్ , తమ్మినీడి సత్యనారాయణ ( సతీష్ ) దంపతులను మరియు కుటుంబ సభ్యులను అభినందించడమైనది. పెద్ది హేమలత కిషోర్ మరియు మీ వేజండ్ల కిషోర్ బాబు Ex. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు. తెలుగుదేశంపార్టీ, తెలంగాణ. (కూకట్ పల్లి నియోజకవర్గం)

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ( కె టి ఆర్)

( జూలై – 18– హంస కలంవార్త )



ముఖ్యఅతిథిగా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సు సభకు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మరియు బి ఆర్ ఎస్ యువత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు గార్ల ఆదేశాల మేరకు వివేకానంద నగర్ డివిజన్ నుండి బి ఆర్ ఎస్ యువత నాయకులు జగదీష్ గౌడ్ మరియు టిఆర్ఎస్వి స్టేట్ సెక్రెటరీ యశ్వంత్ గార్ల ఆధ్వర్యంలో చలో సరూర్ నగర్ సభకు బయలుదేరిన నిరుద్యోగుల బస్సులను సీనియర్ నాయకులు మాచర్ల భద్రయ్య తో కలిసి జెండా ఊపి ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ , అప్పటి తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . కలసి అప్పుడు సరూర్ నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ అని పెట్టి యువతకి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని , నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి ఇప్పటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఏమీ ఇవ్వలేదని ఏవైతే బిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చినవి మాత్రమే సర్టిఫికెట్లు ఇచ్చి చేతులు జరుపుకున్నారని. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు భారత రాష్ట్ర సమితి వారి తరపున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, యువతకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని వేలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై తమ నిరసనను వ్యక్తం చేశారని అన్నారు.

# పీవీ శ్రీరమణ తండ్రి వెంకయ్య మృతికి బండి రమేష్ ప్రగాఢ సంతాపం

( జూలై – 18– హంస కలంవార్త )



కేపీహెచ్‌బీ 3వ రోడ్డులోని శివాలయం చైర్మన్ పీవీ శ్రీరమణ తండ్రి వెంకయ్య స్వర్గస్తులైనట్లు తెలిసి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ వారి స్వగృహానికి వెళ్లి వెంకయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమణ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకయ్య మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదిం చాలని, వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని బండి రమేష్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గొట్టు ముక్కల వెంకటేశ్వరరావు, దినేష్, రాజేష్, అరవింద్, గోపాల్, గంధం రాజు, రంగమోహన్, పనీంద్ర, శ్రీనివాస్ బాబు, ఎల్లేష్ యాదవ్, నరసింహ, శ్రీకాంత్ పటేల్, రవి, రజిత, సుజాత, వాణి తదితరులు పాల్గొని వెంకయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కె పి హెచ్ బి కాలనీ సీనియర్ నాయకుడు పి.వి. రమణ తండ్రి, పి. వెంకయ్య



( జూలై – 18– హంస కలంవార్త )

పరమపదించారు. ఈ విషయం తెలియగానే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బి ఆర్ యస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా , మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు , పగడాల బాబూరావు వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి అంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరాడంబర జీవనం, మంచితనం, మానవత్వం, కుటుంబం పట్ల ఆయన చూపిన ప్రేమ ఎల్లప్పుడూ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని అన్నారు..

## అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 రోడ్డు నెంబర్ 18 లో డ్రైనేజీ లైన్ పుడుకపోయి డ్రైనేజి నీరు రోడ్డుపైన పొంగుతుదన్న

( జూలై – 18– హంస కలంవార్త )



విషయాన్ని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల మీద డ్రైనేజ్ నీరు పొంగుతుంటే వెంటనే క్లియర్ చేసి కాలనీ వాసులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలందరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఇస్మాయిల్, శివ శంకర్, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు కె పి హెచ్ బి కాలనీ లో

( జూలై – 18– హంస కలంవార్త )




టెంపుల్ బస్టాప్ వద్ద మరియు ధనలక్ష్మి సెంటర్ లోని మండల ప్రైమరీ గవర్నమెంట్ స్కూల్ వద్ద టీం ఎస్ ఎస్ ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.జన్మదిన వేడుకలు భాగంగా ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నయ్య , కె పి హెచ్ బి డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ , బాలాజీ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణారాజు పుత్,కూకట్పల్లి క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ మేకల మైఖేల్,దేవసహాయం రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణికుమార్, సభ్యులు శ్రీధర్ చారి,గిరి నాయుడు, కొమ్ము బాబు, రామకృష్ణారెడ్డి, మహిళా నాయకురాళ్లు,బాలాజీనగర్ మహిళా ప్రెసిడెంట్ మారుతి, వనజ ,స్వాతి రెడ్డి,కోమలి, సరోజా, దీప్తి,శాంతి,కుమారి, నీలిమ, దుర్గ, జ్యోతి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్,కళ్యాణ్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## రాత్రి మహిళపై గొడ్డలితో దాడి గాయాలతో ఆసుపత్రికి తరలింపు

( జూలై – 18– హంస కలంవార్త )



కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం తలండి గ్రామంలో శుక్రవారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. కొర్యంగ జ్యోతి అనే మహిళపై ఆమె అన్న వరుసైన తిరుపతి గొడ్డలితో దాడి చేశాడు. చిన్నపాటి ఘర్షణ తలెత్తడంతో ఆగ్రహానికి లోనైన తిరుపతి ఇంట్లోని గొడ్డలితో జ్యోతిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు ముందుగా తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల మీదుగా వరంగల్ కు తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోగస్ యూత్ డిక్లరేషన్ ను ఎండగడుతూ

( జూలై – 18– హంస కలంవార్త )



బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన యువ సంగ్రామం సభకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు మూసాపేట్ డివిజన్ నుండి మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా తరలిన యువత కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు తూము మనోజ్, అక్షయ్, రాజేష్,గిరీష్, గణపతి, ఉప్పు సిద్దార్థ్ తదితరులు

# వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి

-తక్కువ నీటి అవసరమయ్యే పంటల వైపు రైతులు మళ్లాలి
-తెలంగాణ జలసిరి'తో భూగర్భ జలాల పరిరక్షణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి
-ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగింపు
-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



హంసకలం వార్త

జిల్లా జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ,ఉద్యానవన శాఖ,జల సంరక్షణ చర్యలు,ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో ఎల్‌నీనో ప్రభావంతో జూలై నెలలో సుమారు 30 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ముఖ్యంగా సోన్ మండలంలో 50 శాతం వరకు వర్షాభావం ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 4.30 లక్షల ఎకరాల్లో పంటల సాగు కొనసాగుతోందన్నారు.నీటి లభ్యతను అంచనా వేసిన తర్వాతే వరి నాట్లు వేయాలని రైతులకు సూచించిన కలెక్టర్, సాగునీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా కంది, ఆయిల్‌పామ్, కూరగాయలు, ఇతర ఉద్యానవన పంటలను సాగు చేయాలని కోరారు.ఒక ఎకరంలో కంది పంట ద్వారా 7 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి సాధించి రైతులు ఆర్థికంగా లాభపడే అవకాశం ఉందన్నారు.వరి సాగు వల్ల నీటి కొరత కారణంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో అవగాహన పెరుగుతోందని, గతంలో 400 ఎకరాల్లో ఉన్న సాగు విస్తీర్ణం ఈ ఏడాది 1,200 ఎకరాలకు పెరిగిందని తెలిపారు. ఆయిల్‌పామ్‌లో అంతర పంటలు సాగు చేసే అవకాశం ఉండటంతో పాటు ప్రభుత్వం సబ్సిడీలు, ప్రోత్సాహకాలు కూడా అందిస్తోందన్నారు. పందిరి కూరగాయల సాగుకు 50 శాతం రాయితీ అందుబాటులో ఉందని చెప్పారు.బిందు సేద్యం ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించవచ్చని, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం రాయితీలు ఇస్తోందని వివరించారు.రైతులకు అవసరమైన సలహాలు,సాంకేతిక మార్గదర్శకాలు అందించేందుకు 89777 51785 హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.భూగర్భ జలాల సంరక్షణకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. "ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ప్రతి పొలానికి ఒక ఫామ్ పాండ్" లక్ష్యంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. 8ఐ8, 16ఐ16, 20ఐ20 పరిమాణాల్లో ఫామ్ పాండ్లు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని భూగర్భ జలాలను పెంపొందించవచ్చన్నారు. బోర్‌వెల్‌ల వద్ద రీచార్జ్ పిట్స్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు.విబిజి రామ్‌జీ పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ,ఉద్యానవన, నీటిపారుదల శాఖలు సమన్వయంతో గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పంట మార్పిడి,నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత ప్రచారం చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగిస్తూ తక్కువ నీటి అవసరమయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు నష్టాలను నివారించి లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రభుత్వం ఆగస్టు 3 వరకు గడువు పొడిగించినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 75 శాతం డిజిటలైజేషన్ పూర్తి కాగా,అన్‌కలెక్టెడ్ ఫారాల పరిష్కారంతో కలిపి మొత్తం 81 శాతం ప్రక్రియ పూర్తయిందన్నారు. మిగిలిన ఫారాల సేకరణ,డిజిటలైజేషన్‌ను బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, సర్పంచ్‌లు,వార్డు సభ్యుల సమన్వయంతో నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లా పౌరసంబంధాల అధికారి విష్ణువర్ధన్, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పి.వి. వెంకయ్య పార్థివదేహానికి నివాళు లర్పించిన జనసేన నాయకులు: ప్రేమ కుమార్

( జూలై - 18- హంస కలంవార్త )



కె పి హెచ్ బి కాలనీ సీనియర్ నాయకుడు పి.వి. రమణ తండ్రి, పి. వెంకయ్య పరమపదించారు. విషయం తెలియగానే కూకట్పల్లి నియోజక వర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ , జనసేన నాయకులు కొల్లా శంకర్ వారి నివాసానికి వెళ్లి వెంకయ్య పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోదు: సుప్రీంకోర్టు

( జూలై - 18- హంస కలంవార్త )



ఓటరు జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరూ పౌరసత్వాన్ని కోల్పోరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ను విచారిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక వ్యక్తి పౌరసత్వాన్ని నిర్ధారించే అంతిమ అధికారం ఎన్నికల సంఘానికి లేదని కోర్టు తేల్చి చెప్పింది. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా ఉండాలని, పేర్లు తొలగింపునకు గురైన వారికి సరైన అప్పీల్ వ్యవస్థ ఉండాలని సూచించింది. ఓటు హక్కు లేదనే నెపంతో సంక్షేమ పథకాలను నిరాకరిస్తున్నారన్న ఆరోపణలపై కూడా విచారణ జరుపుతామని ధర్మాసనం పేర్కొంది.

# బుల్లెట్ ట్రైన్ మాకొద్దు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలో ఉద్రిక్తత

-హైడ్రారెవెన్యూఅధికారులను అడ్డుకున్న రైతులు టెన్షన్ టెన్షన్
-స్పృహతప్పి పడిపోయిన రైతు.
-ఆస్పత్రికి తరలించే ప్రయత్నం అడ్డుపడ్డతోటి రైతులు



హంసకలం వార్త

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని బహదూర్‌గూడ లోఉద్రిక్తతచోటుచేసుకుంది హైడ్రా అధికారులకు, స్థానిక రైతులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది.బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం సేకరించిన స్థలంలో కంచె వేసేందుకు రెవెన్యూ, హైడ్రా అధికారులు వెళ్లగా స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.బుల్లెట్ ట్రైన్ కోసం స్థానిక రైతుల భూములను ఇచ్చేందుకునిరాకరిస్తున్నారు ఈ క్రమంలో గత ఎనిమిది రోజులుగా ఆందోళనలు కొనసాగిస్తున్నారు. తాము భూములు ఇవ్వాలంటే స్పష్టమైన హామీలు, తగిన పరిహారంప్రకటించాలని ఆ తరువాతనే తమ భూములు ఇస్తామని రైతులు పేర్కొంటున్నారు. అయితే, శనివారం ఉదయం హైడ్రా, రెవెన్యూ శాఖల అధికారులు బహదూర్ గూడలోని రైతుల భూముల వద్దకు రావడంతో రైతులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, స్థానికులకు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవటంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఓ రైతు స్పృహతప్పి పడిపోవటంతో అతన్ని ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా తోటి రైతులు అడ్డుకున్నారు. తమకు న్యాయం చేశాకే తమ పొలాల వద్ద కంచె వేయాలని స్థానికులు, రైతులు డిమాండ్ చేశారు.650 ఎకరాల భూమికి హైడ్రా సాయంతో కంచె వేసేందుకు వచ్చిన అధికారులతో రైతులు తీవ్ర వాగ్వివాదంకు దిగారు. ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో గ్రామంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.ప్రస్తుతం అధికారులు రైతులతో చర్చలు జరిపే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు. దీంతో బహుద్దుర్‌గుడా భూముల వ్యవహారం మరింత కీలకంగా మారింది అధికారులు పర్యవేక్షిస్తున్నారు.ప్రస్తుతం అధికారులు రైతులతో చర్చలు జరిపే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు. దీంతో బహుద్దుర్‌గుడా భూముల వ్యవహారం మరింత కీలకంగా మారింది. అధికారులు రైతుల మధ్య చర్చలు ఎలాంటి ఫలితాన్ని స్తాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు,నాణ్యమైన భోజనం అందించాలి

-మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత
-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



హంసకలం వార్త

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ నర్సాపూర్ (జి)భైంసా మండలాల్లో పర్యటించారు. నర్సాపూర్(జి)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం,కల్పిస్తున్న వసతులు,విద్యా బోధన, మొత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది సంఖ్య,నేటి హాజరు, తదితర విషయాలను ఆరా తీశారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు.రిజిస్టర్లన్నింటిని పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు. ప్రతి రోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చూడాలన్నారు.విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత,పాఠశాల ప్రాంగణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని పరిశీలించారు.మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత భైంసా మండలంలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలు,ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు,తదితర వివరాలను అధికారులను అడిగారు.త్రాగు నీటి సరఫరా కు సంబంధించి అంశాలను సమీక్షించారు. భవిష్యత్ ప్రణాళికల ప్రకారం నీటి నిర్వహణ ఉండాలని తెలిపారు.అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఈఓ భోజన్న,డిఆర్డిఓ విజయలక్ష్మి,ఆర్ డబ్ల్యుఎస్, నీటిపారుదల శాఖల ఈఈలు సందీప్,అనిల్ తహసిల్దార్ లు శ్రీకాంత్,శశి భూషణ్, ఎంపీడీఓ పుష్పలత,ఎంపివో తిరుపతి రెడ్డి,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బహదూర్‌గూడలో తీవ్ర ఉద్రిక్తత.650 ఎకరాల భూముల స్వాధీనం!

-కంచె వేసేందుకు హైడ్రా, రెవెన్యూ అధికారులు చర్యలు
-స్థానిక రైతులకు, పోలీసులకు మధ్య ఘర్షణలతో ఉద్రిక్తత



హంసకలం వార్త

శంషాబాద్‌లోని బహదూర్‌గూడలో 650 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని కంచె వేసేందుకు హైడ్రా, రెవెన్యూ అధికారులు చేపట్టిన చర్యలు స్థానిక రైతులకు, పోలీసులకు మధ్య ఘర్షణలతో ఉద్రిక్తతలకు దారితీసింది.శంషాబాద్‌లోని బహదూర్‌గూడలో 650 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని కంచె వేసేందుకు హైడ్రా, రెవెన్యూ అధికారులు చేపట్టిన చర్యలు స్థానిక రైతులకు, పోలీసులకు మధ్య ఘర్షణలతో ఉద్రిక్తతలకు దారితీసింది. భారీ పోలీసు భద్రత మధ్య భూములకు కంచె వేసే ప్రయత్నం చేసిన హైడ్రా, రెవెన్యూ అధికారులను రైతులు అడ్డుకొని తమకు న్యాయం చేశాకే కంచె వేయాలని విజ్ఞప్తి చేశారు. అయినా అధికారులు ఆగకుండా తమ పని కొనసాగించేందుకు సిద్ధపడటంతో గా రైతులు ఆందోళనకు దిగి వారికి అడ్డుపడ్డారు.దీంతో రైతులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో రైతు నరసింహ స్పృహతప్పి పడిపోయాడు. అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా తోటి రైతులు అడ్డుకొనడంతో ఉద్రిక్తత నెలకొంది. బాధిత రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని అరెస్ట్ చేసి నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పలువురు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.శంషాబాద్‌లోని బహదూర్ గూడలో 650 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్‌జీఐఏ సమీపంలో ప్రతిపాదిత హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ హబ్ కోసం కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ప్రస్తుతం జరుగుతున్న స్వాధీనం చర్యలకు ఆ ప్రాజెక్టుతో ప్రత్యక్ష సంబంధం ఉందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు టెర్మినల్ కోసం భూముల సేకరణకు అధికారులు రాగా, రైతులు తీవ్రంగా నిరాకరిస్తూ ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు, సరైన పరిహారం ప్రకటించిన తర్వాతే భూములు ఇస్తామని రైతులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వఉద్యోగాల సమాచారం

# ఉద్యోగ మేళాకు విశేష స్పందన 100 పైగా అభ్యర్థుల హాజరు.60 మంది షార్ట్‌లిస్ట్

హంసకలం వార్త



నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి విజయలక్ష్మి తెలిపారు.ఈ ఉద్యోగ మేళాలో స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించిందన్నారు. మొత్తం 80 మంది అభ్యర్థులు హాజరుకాగా, మవారిలో 60 మందిని షార్ట్‌లిస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. తుది ఎంపిక ఫలితాలను సంస్థ త్వరలో వెల్లడించనున్నట్లు తెలిపారు.నిరుద్యోగ యువత జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నిర్వహించే ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి సూచించారు.

# అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలి

-కలెక్టర్ రాజర్షిషా

హంసకలం వార్త



జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు,జల సంరక్షణ,న్యూట్రీ గార్డెన్స్,ఇతర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పేదల సొంతింటి కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సాగాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనను మరింత వేగవంతం చేసి, త్వరితగతిన లబ్ధిదారుల తుది జాబితాను సిద్ధం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నీటి సంరక్షణే ధ్యేయంగా ప్రజా భాగస్వామ్యంతో చేపట్టే "జల సిరి-జల్ సంచయ్ జన్ భాగీదారి" కార్యక్రమాన్ని జిల్లాలో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని వృథా పోనివ్వకుండా భూగర్భ జల మట్టాలను పెంచేందుకు అవసరమైన ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలన్నారు.ప్రతి గ్రామంలోనూ నీటి పొదుపుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి,వారిని కార్యక్రమాల్లో క్రియాశీలకంగా భాగస్వాములను చేయాలని కోరారు.అదేవిధంగా,గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పోషకాహార భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న న్యూట్రీ గార్డెన్లను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న ఖాళీ స్థలాల్లో విరివిగా ఏర్పాటు చేయాలని సూచించారు. వీటి ద్వారా గర్భిణులు, బాలింతలు, పాఠశాల చిన్నారులకు రసాయనాలు లేని తాజా కూరగాయలు, ఆకుకూరలు అందుతాయని, తద్వారా జిల్లాలో పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా అధిగమించవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన సంక్షేమ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయని అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ రాజేశ్వర్,జడ్పీ సీఈఓ రవి భూక్యా,డిఆర్డిఓ రవీందర్, డిపిఓ రమేష్, హోసింగ్ పిడి శంకర్,జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ఎల్ నినో ప్రభావం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు,సన్నద్ధతపై సమీక్ష నిర్వహించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

-ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఈ నెల 20న మంత్రి జూపల్లి సమీక్ష

-నాలుగు జిల్లాల కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో ఉట్నూరులో సమావేశం

హంసకలం వార్త

ఉఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యాటక,సాంస్కృతిక, పురావస్తు,మద్యనిషేధం ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 20న ఉట్నూరులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు,వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నారు.ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే సమీక్షలో ఆదిలాబాద్,నిర్మల్, మంచిర్యాల,కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, శాఖల సమన్వయం, అత్యవసర కార్యాచరణపై సమగ్రంగా చర్చించనున్నారు.వ్యవసాయం, ఉద్యానవనం, మార్క్‌ఫెడ్, సాగునీటి శాఖ,మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ (టీజీఎన్‌పీడీసీఎల్)అటవీ,పౌర సరఫరాలు ,వైద్య ఆరోగ్య,మహిళా-శిశు సంక్షేమ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొని తమ శాఖల సన్నద్ధతపై వివరాలు సమర్పించనున్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

-క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలి

-అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్

హంసకలం వార్త

జిల్లావ్యాప్తంగా నిర్మాణ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయడం,రెండో దశలో ఇండ్ల మంజూరుపై గృహనిర్మాణ శాఖ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలతో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మున్సిపాలిటీలు,అన్ని మండలాలకు కేటాయించిన లక్ష్యం,ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలు,వివిధ దశల్లో ప్రగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ఇండ్లు లేని పేదల కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేస్తుందని తెలిపారు.గుడిసెలు,రేకుల షెడ్లలో నివసిస్తున్న వారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆదేశించారు.నిర్మాణాలు వేగవంతం చేసేలా క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఎక్కడైనా నిర్మాణాల్లో జాప్యం జరిగితే వాటి కారణాలు తెలుసుకుని,సమస్యలు పరిష్కరించి,నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు.ప్రగతిలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలు చేసేందుకు ముందుకు వెళ్లాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓ లు,ఏఈలు క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి,లబ్ధిదారుల ఇబ్బందులు దూరం చేయాలని ఆదేశించారు.రోజూ వారీగా ఇండ్లను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు.రెండో దశ నిర్మాణాల మంజూరుపై ఆరా తీసిన కలెక్టర్ నిర్మాణానికి ఆసక్తి ఉన్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని ఆదేశించారు.టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు,డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో జరుగుతున్న భూ భారతి భూముల రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

హంసకలం వార్త

గ్రామాల్లో జరుగుతున్న భూ భారతి భూముల రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రీ-సర్వే పురోగతిపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...భూవివాదాల శాశ్వత పరిష్కారానికి, పారదర్శకమైన భూ రికార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే పనుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. డ్రోన్ సర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్,గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో తలెత్తుతున్న సాంకేతిక లోపాల ను,క్షేత్రస్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరి స్తూ ముందుకు సాగాలన్నారు.క్షేత్రస్థాయిలో రీ-సర్వే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆర్డీఓ ను,ల్యాండ్ సర్వే ఏడీని ఆదేశించారు. రైతుల నుంచి వచ్చే వినతులు,అభ్యంతరాలను చట్టప్రకారం గడు వులోగా పారదర్శకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో సరిహద్దుల గుర్తింపు పక్కాగా జరగాలని,సర్వే రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎక్కడా తప్పులు దొర్లకుండా ల్యాండ్ సర్వే విభాగం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రావ్,సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యం

-ఓయూ జేఏసీ-టీఎస్ జేఏసీ

-కేకే కమిటీ సిఫారసులు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హంసకలం వార్త



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన కేకే కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని ఓయూ జేఏసీ-టీఎస్ జేఏసీతో పాటు వివిధ విశ్వవిద్యాలయాల సంయుక్త కార్యాచరణ కమిటీలు (జేఏసీలు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు తమ డిమాండ్లను వెల్లడించారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే కేటాయించాల ని,ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు,హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఉద్యమకారులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వడ్డీ లేని సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంతో పాటు విద్య,ఉద్యోగ రంగాల్లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో బొప్పని ఈశ్వర్,మాదాసు భాస్కర్,మంచాల లింగుస్వామి,దుర్గం భాస్కర్,తల్లమల్ల శ్వేత,మాదాసు రాహుల్,గడ్డం శ్రీనివాస్,బద్రి తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో ఆధార్‌తో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి

-దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు,విక్రయాలపై కఠిన చర్యలు

-మొబైల్ దొంగల సమాచారమిస్తే ప్రశంసాపత్రంతో సత్కారం

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

హంసకలం వార్త



మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్ఛేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మొబైల్ షాప్స్ యజమానులకి సూచించా రు.ఈసందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పలు మొబైల్ షాప్స్ మరియు రిపేర్ షాప్స్ యజమానులతో సమావేశం నిర్వహిం చారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్ఛేంజ్ చేయడానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడంలో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు జిల్లా పోలీసుల తరఫున ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని,తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొబైల్ ఫోన్ విక్రయించాలనుకునే వారు సంబంధిత కంపెనీల స్టోర్ లలో ఎక్స్ఛేంజ్ లేదా చట్టబద్ధమైన విక్రయ కేంద్రాల ద్వారానే విక్రయించాలని,తెలియని వ్యక్తులకు లేదా అనధికారికం గా కొనుగోలు చేసే షాపులకు విక్రయించవద్దని సూచించారు.ఇటువంటి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.అందరి సహకారంతోనే మొబైల్ ఫోన్స్ రికావరిలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం,రాష్టంలో వరుసగా మూడవ సంవత్సరం మొదట స్థానంలో నిలవడం జరిగిందని,అందరి సహకారంతోనే నేరాల నియత్రించవచ్చని తెలిపారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి,సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.ఎస్పీ వెంట ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్,మొబైల్ షాప్స్ యజమానులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళతాం

-పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ

హంసకలం వార్త



ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని, ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మంజూరు చేసిన స్కూల్ బ్యాగులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ...పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 150 మంది విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున స్కూల్ బ్యాగులను అందించడం జరుగుతుందని,ఈ క్రమంలో 110 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని,మిగిలిన వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రింద కూర్చోకుండా విద్యార్థులకు సరిపడా బెంచీలు అందించేందుకు ట్రస్ట్ తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున నీటి సౌకర్యం కల్పించేందుకు బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ‘బాస్ స్కామ్’పై జర జాగ్రత్త: సెబీ



న్యూఢిల్లీ: బాస్ స్కామ్‌పై అప్రమత్తంగా ఉండాలని లిస్టెడ్ కంపెనీలు, తన నియంత్రణ పరిధిలోని సంస్థలను క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ కోరింది. తాము చెప్పిన బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీ చేయాలని కంపెనీల ఎండీలు, సీఈఓల్లా నటిస్తూ కొందరు కేటుగాళ్లు పంపే ఈ-మెయిల్స్, వాట్సప్, మైక్రోసాఫ్ట్ టీమ్స్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే మెసేజ్‌లను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. క్షుణ్ణంగా చెక్ చేసుకోకుండా వారి మాటలు, మెసేజ్‌లను నమ్మి నిధులు బదిలీ చేస్తే నిండా మునగడం ఖాయమని హెచ్చరించింది. ఇటీవల సైబర్ కేటుగాళ్లు కంపెనీల ఎండీలు, సీఈఓల్లా నటిస్తూ, తాము చెప్పే బ్యాంకు ఖాతాలకు వెంటనే నిధులు బదిలీ చేయాలని ఆయా కంపెనీల ఫైనాన్స్ లేదా అకౌంట్స్ విభాగాల్లోని ఉన్నతాధికారులకు ఈ-మెయిల్స్, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్‌లు పంపిస్తూ నిలువునా దోచేస్తున్నారు. ఒక్కోసారి ఆయా కంపెనీల ఎండీలు, సీఈఓల వాయి?సను సైతం క్లోన్ చేసి ఫోన్ చేసి మరీ బురిడీ కొట్టిస్తున్నారు. ఒకవేళ ఏ కంపెనీ అయినా ఇలా మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్స్ పోర్టల్ లేదా 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరింది. బాస్ స్కామ్‌గా పిలిచే ఈ సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సెబీ ఈ హెచ్చరిక చేసింది. డీమ్యాట్’ యూనిట్లకూ స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ సౌలభ్యం: మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) పథకాల యూనిట్ల మదుపరులకు సెబీ మరో శుభవార్త చెప్పింది. డీమ్యాట్ ఖాతాల్లోని సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపీ), సిస్టమాటిక్ ట్రాన్స్‌ఫర్ ప్లాన్ (ఎస్‌టీపీ) యూనిట్లకు కూడా స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. వచ్చే ఏడాది జనవరి 31 లోపు, ఏప్రిల్ 30 లోపు రెండు దశల్లో ఈ మార్పులు అమలు చేయాలని సెబీ కోరింది.

## రూ.2 వేలకుపైగా యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు?- వారికి మినహాయింపు!




ఇంటర్నెట్ డెస్క్: దేశంలో డిజిటల్ చెల్లింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. రూ.2 వేలకుపైగా జరిగే యూపీఐ(యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేటు ను మళ్లీ అమలు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇది ఆమోదం పొందితే.. అర్హత ఉన్న లావాదేవీలపై వ్యాపారులు గరిష్ఠంగా 0.5 శాతం వరకు ఎండీఆర్ చెల్లించాల్సి రావచ్చు. దీనిపై వచ్చే నెలలో తుది నిర్ణయం వెలువడే అవకాశా లున్నాయి. అయితే.. చిరు వ్యాపారులకు ఈ ప్రతిపాదనలో ఊరట కలిగించే అవకాశముంది. ఆన్యువల్ టర్నోవర్ రూ.1.5 కోట్ల వరకు ఉన్న వ్యాపారస్థులకు లావాదేవీల విలువ ఎంత ఉన్ననూ ఎండీఆర్ నుంచి మినహాయింపునివ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ లెక్కన ప్రధానంగా పెద్ద వ్యాపార సంస్థలపైనే ఈ భారం పడే అవకాశముంది.

**-అసలేమిటీ ఎండీఆర్?**

డిజిటల్ చెల్లింపులను స్వీకరించేందుకు వ్యాపారస్థులు బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలకు చెల్లించే రుసుమే ఎండీఆర్. ప్రతి డిజిటల్ లావాదేవీలో కొంత శాతాన్ని ఇలా వసూలు చేస్తారు. చెల్లింపుల ప్రాసెసింగ్, సెటిల్‌మెంట్, సాంకేతిక నిర్వహణ, భద్రత వంటి ఖర్చులను భర్తీ చేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. అయితే.. యూజర్ల నుంచి నేరుగా ఈ రుసుమును వసూలు చేయరు. కొన్ని సందర్భాల్లో ఈ సొమ్మును వస్తువుల ధరల్లోనే పరోక్షంగా వసూలు చేస్తుంటారు.

# రిలయన్స్ రికార్డు ఆదాయం




ముంబై: మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) శుక్రవారం విడుదల చేసిన ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి (క్యూ1) ఆర్ఐఎల్ రూ.20, 946 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇదే కాలానికి నమోదైన రూ.26,994 కోట్ల లాభంతో పోలిస్తే 22 శాతం తగ్గింది. అయితే, ఏషియన్ పెయింట్స్‌లో తమ వాటా విక్రయం ద్వారా 2025-26 క్యూ1లో రూ.8, 924 కోట్ల ఏకకాల లాభం సమకూరిందని, అందుకే ఈ క్యూ1 లాభాన్ని వార్షిక ప్రాతిపదికన పోలిస్తే భారీగా తగ్గినట్లు కనిపిస్తోందని రిలయన్స్ పేర్కొంది. ఏకకాల లాభాన్ని మినహాయిస్తే..వార్షిక ప్రాతిపదికన ఈ క్యూ1 లాభంలో దాదాపు 16 శాతం వృద్ధి నమోదయ్యేది. అలాగే, మార్చితో ముగిసిన త్రైమాసికంలో నమోదైన రూ.16,971 కోట్ల లాభంతో పోలిస్తే మాత్రం 23.42 శాతం వృద్ధి నమోదైంది. ఈ క్యూ1లో ఆర్ఐఎల్‌కు వ్యాపార కార్యకలాపాల ద్వారా సమకూరిన ఆదాయం వార్షిక ప్రాతిపదికన 25.41 శాతం, త్రైమాసిక ప్రాతిపదికన 4.43 శాతం వృద్ధితో రూ.3,11,850 కోట్లకు చేరుకుంది. కంపెనీ త్రైమాసిక ఆదాయం రూ.3 లక్షల కోట్ల మైలురాయిని దాటడం ఇదే తొలి సారి. కంపెనీ ప్రధాన వ్యాపారమైన ఆయిల్ టు కెమికల్స్ (ఓ2సీ)తోపాటు టెలికాం, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా వ్యాపార విభాగాలు కూడా మంచి పనితీరును కనబరచడంతో పాటు ఆదాయంలో రెండంకెల వృద్ధిని నమోదు చేయడం ఇందుకు దోహదపడింది. 2025-26 క్యూ1లో కంపెనీ రాబడి రూ.2,48,660 కోట్లుగా నమోదైంది. జూన్ చివరినాటికి రిలయన్స్ నికర రుణభారం రూ.1.23 లక్షల కోట్లుగా ఉంది.

## ఇంగ్లండ్‌తో తుది వన్డేకు భారత్ సిద్ధం- లార్డ్స్ గడ్డపై రికార్డు మారేనా?




స్పోర్ట్స్ డెస్క్: భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న మూడు మ్యాచుల వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. సిరీస్ విజేత ఎవరో తేల్చే మూడో, చివరి వన్డేకు క్రికెట్ మక్కాగా పేరొందిన లండన్‌లోని చారిత్రాత్మక ‘లార్డ్స్’ మైదానం వేదికగా నిలవనుంది. ఇప్పటికే బర్మింగ్‌హామ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత్ ఘనవిజయం సాధించగా, కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ పుంజుకుని విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం సిరీస్ 1-1తో సమం కావడంతో, రేపు లార్డ్స్ వేదికగా జరగనున్న మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది.లార్డ్స్ మైదానంలో టీమిండియా వన్డే ట్రాక్ రికార్డు పరిశీలిస్తే మిశ్రమంగా ఉంది. ఇక్కడ భారత్ ఇప్పటివరకు ఆడిన 9 వన్డే మ్యాచ్‌ల్లో కేవలం 3 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించగా 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఈ చరిత్రాత్మక వేదికపై ప్రతికూల రికార్డు ఉన్నప్పటికీ ప్రస్తుత ఫామ్ దృష్ట్యా గిల్ సేన సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. 1983 ప్రపంచకప్ చారిత్రాత్మక విజయం, 2002 నాట్‌వెస్ట్ సిరీస్ వంటి చిరస్మరణీయ విజయాలను భారత్.. ఈ లార్డ్స్ గడ్డపైనే సాధించింది. ఈ నేపథ్యంలో భారత జట్టు అదే ఉత్సాహంతో బరిలోకి దిగనుంది. మరి ఈ ప్రతిష్ఠాత్మక పోరులో ‘మెన్ ఇన్ బ్లూ’ పాత రికార్డులను తిరగరాసి సిరీస్ ట్రోఫీని ముద్దాడుతుందో లేదో తెలియాలంటే రేపటి(జులై 19) వరకు ఎదురు చూడాల్సిందే.

# జపాన్ ఓపెన్ ఫైనల్: విజయ రహస్యాన్ని రివీల్ చేసిన పీవీ సింధు



ఇంటర్నెట్ డెస్క్: జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఫైనల్ చేరిన తర్వాత తొలిసారిగా స్పందించింది. తన విజయం వెనుక ఉన్న రహస్యాన్ని వెల్లడించింది. ప్రపంచ స్థాయి ప్లేయర్లతో తలపడేటప్పుడు ప్రతి పాయింట్ కీలకమని.. అదే ఆలోచనతో బరిలోకి దిగానని తెలిపింది. సెమీ ఫైనల్‌లో చైనాకు చెందిన చెన్ యూఫీపై గెలుపొందిన సింధు.. ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం సింధు మాట్లాడింది.‘జపాన్ ఓపెన్ టోర్నీలో ఫైనల్‌కు చేరడం చాలా సంతోషంగా ఉంది. నాకు ప్రతి మ్యాచ్ ఎంతో ముఖ్యమైనదే. ముఖ్యంగా నేటి మ్యాచ్‌లో ఆరంభం నుంచే పూర్తి ఏకాగ్రతతో ఉండాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే అత్యుత్తమ ర్యాంక్ ఉన్న ఆటగాళ్లతో ఆడేటప్పుడు ప్రతి పాయింట్ విలువైనదే. అందుకే తొలి గేమ్ గెలవడం చాలా కీలకంగా మారింది’ అని సింధు వెల్లడించింది.

**-కోచ్ మాటలే ధైర్యాన్నిచ్చాయి..**

తొలి గేమ్‌లో మంచి ఆధిక్యం సాధించిన తర్వాత యూఫీ పుంజుకుని స్కోరును 19-19తో సమం చేసింది. దీంతో తనపై ఒత్తిడి పెరిగిందని సింధు తెలిపింది. ‘నేను ఆధిక్యంలో ఉన్నప్పుడు చెన్ యూఫీ స్కోరును సమం చేసింది. అలాంటి సమయంలో కొన్ని పాయింట్లు కోల్పోతే మనసులో ఎన్నో ఆలోచనలు వస్తాయి. ‘ఇంత మంచి ఆధిక్యం ఎలా కోల్పోయా’ అనే భావన కలుగుతుంది. కానీ నా కోచ్ మాత్రం ‘అది మర్చిపో.. తర్వాతి పాయింట్‌పైనే దృష్టి పెట్టు’ అని పదే పదే చెప్పారు. అదే నాకు ఎంతో ధైర్యాన్నిచ్చింది’ అని వివరించింది.


# క్రీడలు

## రోహిత్ శర్మ రిటైర్‌మెంట్‌పై కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు




స్పోర్ట్స్ డెస్క్: టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నారనే వార్తలు ఊపందుకున్నాయి. లార్డ్స్ వేదికగా జరిగే వన్డేనే రోహిత్ శర్మకు చివరి అంతర్జాతీయ మ్యాచ్ కానుందని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రోహిత్ రిటైర్‌మెంట్ వార్తలపై టీమిండియా దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ స్పందించారు. ఏదో ఒక సమయంలో అందరూ ఆటను వదిలేయాల్సిందేనని, ఎందుకు విచారం అంటూ కపిల్ దేవ్ ప్రశ్నించారు.ఓ జాతీయ మీడియాతో కపిల్ దేవ్ మాట్లాడుతూ.. రోహిత్ శర్మ ఎప్పుడు రిటైర్ అయినా.. దాన్ని ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇన్నేళ్లుగా తనదైన ఆటతో క్రికెట్ ప్రియులను రోహిత్ శర్మ అలరించాడన్నారు. ‘అతడి రిటైర్మెంట్ పై వస్తున్న వార్తల్లో నిజం ఎంతో తెలియదు. ఒకవేళ నిజమే అయినా.. మనం సంతోషంగా ఉందాం. ఎందుకు బాధపడాలి?. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో ఆటకు వీడ్కోలు చెప్పాల్సిందే. సునీల్ గావస్కర్, రాహుల్ ద్రావిడ్, అనిల్ కుంబ్లే, సచిన్ వంటి క్రికెటర్లు వెళ్లిపోయారు. ప్రతిఒక్కరూ ఆటను వదలి వెళ్లాల్సిందే’ అని కపిల్ దేవ్ అన్నారు. రోహిత్ ఘనంగా వీడ్కోలు పలుకుతాడని కపిల్ ఆశాభావం వ్యక్తం చేశారు. రోహిత్ శర్మ 2007 జూన్ 23న బెల్‌ఫాస్ట్‌లో ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రం చేశాడు. ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ సిరీస్‌లో రోహిత్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతుండటంతో, అతని రిటైర్‌మెంట్ గురించిన చర్చలు ఊపందుకున్నాయి.

# పుట్టినరోజున ఫ్యాన్స్‌కు ప్రియాంక ట్రీట్ -‘వారణాసి’ నుంచి మందాకిని క్రేజీ లుక్!



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ తన 44వ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరి పోయే కానుక ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న ‘వారణాసి’ చిత్రం నుంచి ఆమె ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ‘మందాకిని’ అనే పాత్రలో ప్రియాంక చోప్రా ఫెరోషియస్ అవతార్‌లో కనిపించి సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశారు. ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ ‘వీక్లీ’ ఈ ఫొటోలను ప్రత్యేకంగా పంచుకుంది. ఈ ఫొటోలలో ప్రియాంక పూర్తి నలుపు రంగు దుస్తులలో, ఉంగరాల జుట్టుతో చాలా భిన్నంగా కనిపిస్తున్నారు. ఒక భారీ యాక్షన్ సాంగ్‌లోని స్టిల్స్ ఇవని తెలు స్తోంది. చిత్రంలో ఆమె పోషిస్తున్న ‘మందాకిని’ పాత్రను “ప్రపంచవ్యాప్తంగా పర్యటించే ఒక ధైర్యవంతురాలు, శక్తిమంతమైన మహిళ. అదే సమయంలో సున్నితమైన భావోద్వేగాలు కలిగి, ప్రేక్షకుల మదిలో చిరకాలం నిలిచిపోయే పాత్ర” అని చిత్ర యూనిట్ వర్గాలు అభివర్ణించాయి. ఆస్కార్ విజేత ‘RRR’ తర్వాత రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న పూర్తిస్థాయి ఒరిజినల్ ఫీచర్ ఫిల్మ్ ‘వారణాసి’. వేల సంవత్సరాల కాలంలో, పురాతన నాగరికతల నుంచి నేటి ఆధునిక యుగం వరకు సాగే ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ కథాంశంతో రూపొందుతోంది. అంటార్కిటికా, ఆఫ్రికా, పవిత్ర నగరం వారణాసి సహా పలు ఖండాలలో ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు సరసన నటిస్తున్నారు. మహేశ్ ‘రుద్ర’ అనే పాత్రలో కనిపించనున్నారు. అంతేకాకుండా రామాయణ యుద్ధ ఘట్టాలకు సంబంధించిన 20 నిమిషాల సన్నివేశంలో శ్రీరాముడి పాత్రలో కూడా మహేశ్ ద్విపాత్రాభినయం చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకు మారన్ ఈ చిత్రంలో ‘కుంభ’ అనే ప్రధాన ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. మహేశ్, పృథ్వీరాజ్ పాత్రల మధ్య నలిగిపోయే కీలకమైన పాత్రలో ప్రియాంక కనిపించనుంది. 2019లో వచ్చిన ‘ది స్కై ఈజ్ పింక్’ తర్వాత ప్రియాంక చోప్రా మళ్లీ భారతీయ థియేటర్లలోకి వస్తున్న సినిమా ఇదే. దాదాపు 14 నెలలుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నానని, ఇది ఒక అద్భుతమైన సాహసయాత్ర అని ప్రియాంక గతంలో తెలిపారు. “ఈ సినిమాలో నేను అద్భుతమైన స్లో-మోషన్ జంప్స్ చాలా చేశాను” అని ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో ఆమె సరదాగా వ్యాఖ్యానించారు. ప్రియాంక ప్రత్యేకంగా కోరడంతో రాజమౌళి ఆమె, మహేశ్ బాబులపై ఒక భారీ డ్యాన్స్ నంబర్‌ను చిత్రీకరించినట్లు సమాచారం. ఇప్పటికే పలు ప్రధాన యాక్షన్ సన్నివేశాలు, ఐమాక్స్ (IMAX) షూటింగ్ షెడ్యూల్స్ పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రియాంక పుట్టినరోజున ఈ లుక్ విడుదల కావడంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ‘దేశీ గర్ల్’ భారతీయ సినిమాలోకి పవర్‌ఫుల్‌గా పునరాగమనం చేస్తోందని అభిమా నులు సంబరాలు చేసుకుంటున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.





## రష్మిక మందన్న సక్సెస్‌కు అదే కారణం బృందా మాస్టర్ ప్రశంసలు

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న అంకితభావమే ఆమె విజయానికి ప్రధాన కారణమని ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ ప్రశంసించారు. ప్రస్తుతం దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ‘మైసా’ చిత్రంలోని ఓ పాటకు కొరియోగ్రఫీ చేస్తున్న ఆమె.. రష్మిక పనితీరుపై సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టు చేశారు.“రిహార్సల్స్ నుంచి షూటింగ్ వరకు నువ్వు పడిన కష్టం, ప్రిపరేషన్ అద్భుతం. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా. ఇంత క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడే తత్వం ఉన్న హీరోయిన్‌ను చాలా అరుదుగా చూశాను. నేను చెప్పిన ప్రతి కరెక్షన్‌ను చిరునవ్వుతో స్వీకరించి వెంటనే అమలు చేశావు. నొప్పిలో ఉన్నా నీ ఫోకస్ ఏమాత్రం తగ్గదు. ఈ సినిమా కోసం నువ్వు చేసిన శ్రమ ప్రేక్షకులకు తెరపై స్పష్టంగా కనిపిస్తుంది” అంటూ బృందా మాస్టర్ రాసుకొచ్చారు.‘మైసా’ చిత్రంలో రష్మిక ఓ గోండ్ గిరిజన యువతి పాత్రలో కనిపించనుంది. భావోద్వేగాలతో పాటు శారీరకంగా కూడా సవాల్ విసిరే ఈ పాత్రపై ఇప్పటికే ఆసక్తి పెరిగింది. ఈ సినిమాలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం జేక్స్ బిజోయ్ అందిస్తుండగా, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు.

# ‘తీర్థరూప తాండేయవారిగే’ (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!

టీవీ సీరియల్స్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న కొంతమంది, ఆ తరువాత వెండితెరపై కూడా హీరోలుగా అవకాశాలను .. అభిమానులను సంపాదించుకున్నారు. అలాంటి కథానా యకుల జాబితాలో ‘నిహార్ ముఖేశ్’ కూడా చేరిపోయాడు. తెలుగులో ‘గుప్పెడంత మనసు’ సీరియల్ లో ‘రిషి’ పాత్ర ద్వారా పేరు తెచ్చుకున్న కన్నడ నటుడు ముఖేశ్, ‘తీర్థరూప తాండేయ వారిగే’ సినిమా ద్వారా, వెండితెరకి పరిచయమయ్యాడు. ‘అమెజాన్ ప్రైమ్’లో తెలుగులోను ఈ సినిమా అందుబాటులో ఉంది. పృథ్వీ (నిహార్ ముఖేశ్) ఓ ట్రావెల్ వ్లాగర్. మిడిల్ క్లాస్ కుటుంబానికి చెందిన యువకుడు. తల్లితో కలిసి నివసిస్తూ ఉంటాడు. అందమైన .. అనుభూతి ప్రధానమైన ప్రదేశాలకు వెళుతూ, అందుకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తూ ఉంటాడు. జనంలో అతనంటే మంచి క్రేజ్ ఉంటుంది. అయితే అతనికి మాత్రం జీవితం చాలా వెలితిగా ఉంటుంది. అందుకు కారణం, తన చిన్నతనంలోనే తండ్రి శివ శంకర్ (రవీంద్ర విజయ్) ఇల్లొదిలి వెళ్లిపోవడం. ఎక్కడ ఉన్నాడో ఏమైపోయాడో తెలియకపోవడం. తండ్రిలేని కారణంగా స్కూల్ ఏజ్ మొదలు, కాలేజ్ వరకూ పృథ్వీ ఎన్నో అవమానాలను ఎదుర్కొంటాడు. ఇప్పుడు కూడా ‘వాక్ మేన్’ అతని ఫ్రెండ్స్ అతనిని ఆ విషయంపై హేళనగా మాట్లాడుతూ ఉంటారు. తన తండ్రి ఎందుకు ఇల్లొదిలి వెళ్లిపోయాడనేది అతని ముందున్న పెద్ద ప్రశ్న. ఆయన ఎక్కడ ఉన్నా వెతికి తీసుకురావాలనే ఒక పట్టుదల అతనిలో బలంగా ఉంటాయి. తన తల్లి జానకి (సితార) విశ్వనాథ్ (రాజేశ్ నటరంగ)తో సన్నిహితంగా ఉండటం పృథ్వీకి ఎంతమాత్రం ఇష్టం ఉండదు. తండ్రి ఇల్లొదిలి వెళ్లిపోవడానికి తల్లి ప్రవర్తనయే కారణమని అతను భావిస్తుంటాడు. అందువలన ఆమెతో ముభావంగా ఉంటాడు. అతని ధోరణి జానకిని ఎంతో బాధిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అతనికి అక్షర (రచన ఇందర్)తో పరిచయమవుతుంది. అది కాస్తా ప్రేమగా మారుతుంది. ఆమె తండ్రి సీనియర్ జర్నలిస్ట్ రవి రామనాథపుర అని తెలుసుకుని పృథ్వీ షాక్ అవుతాడు. తమ ప్రేమ ఫలించడం కష్టమనే నిర్ధారణకు వస్తాడు. ఒకరోజున రవి రామనాథపుర హఠాత్తుగా చనిపోతాడు. తన కోసం ఆయన రాసి పెట్టిన లెటర్ ను అక్షర చదువుతుంది. అప్పుడు ఆమెకి ఒక చేదు నిజం తెలుస్తుంది. అదేమిటి? పృథ్వీ తండ్రి శివశంకర్ కనిపించకుండా పోవడానికీ, రవి రామనాథపురకి మధ్య గల సంబంధం ఏమిటి? వాళ్లిద్దరికీ సంబంధించిన గతంలో ఏం జరుగుతుంది? అది తెలుసుకున్న అక్షర ఏం చేస్తుంది? తన తండ్రి జాడ తెలుసుకోవాలనే పృథ్వీ కోరిక నెరవేరుతుందా? అనేది మిగతా కథ. ప్రతి ఒక్కరి జీవితంలోను తల్లి - తండ్రి ప్రధానమైన పాత్రలను పోషిస్తారు. ఇద్దరిలో ఎవరు లేకపోయినా, అది మరెవరూ భర్తీ చేయలేని ఒక వెలితిగానే ఉంటుంది. పూర్తి ఆనందాన్ని .. సంతోషాన్ని అందకుండా చేస్తుంది. అలా చిన్నతనంలోనే తండ్రి ప్రేమకి దూరమైన హీరో, అందుకు కారణం తల్లి అనుకుని ఆమెకి తాను దూరంగా మసలుకుంటూ ఉంటాడు. అదే ఆలోచన కారణంగా మనసిచ్చిన అమ్మాయిని కూడా దూరం పెట్టాలని నిర్ణయించుకుంటాడు. చివరికి అతనికి తెలిసే నిజం ఏమిటి? అనే ఆసక్తికరమైన అంశం చుట్టూ ఈ కథను అల్లుకుంటూ వెళ్లారు. తన తండ్రిని జాడ తెలుసుకో వడానికి ఆరాటపడుతున్న పృథ్వీకి, అక్షర సాయపడాల నుకుంటుంది. అయితే అసలు పృథ్వీ తండ్రి కనిపించకుండా పోవడానికి కారకుడు తన తండ్రి రవి రామనాథపురనే అనే విషయం అక్షరకి తెలియడం ఈ కథలో మరో కీలకమైన అంశంగా కనిపిస్తుంది. ఇక్కడి నుంచి కథ కాస్త ఊపందుకుంటుంది. అది క్లైమాక్స్ వరకూ అలాగే కొనసాగుతూ వెళుతుంది. క్లైమాక్స్ ట్విస్ట్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. అయితే ఈ కథ చాలా నిదానంగా మొదలవుతుంది. ఫస్టాఫ్ అంతా కూడా చాలా నింపాదిగా సాగుతుంది. హీరోకి తండ్రిలేడనే అసంతృప్తి .. తల్లి పట్ల అసహనం ఉన్నాయనే విషయాన్ని దర్శకుడు సాగదీస్తూ వెళ్లాడు. లవ్ ట్రాక్ అందుబాటులో ఉన్నా పెద్దగా వాడుకోలేదు. ఆ ట్రాక్ కి కాస్త రొమాన్స్ ను జోడించినా, నీరసానికి నిమ్మరసం దొరికినట్టుగా ఉండేది. ఇక హీరో ఎదుగుదలను ఓర్చలేని గ్యాంగ్ ను కూడా కాస్త హైలైట్ చేస్తే బాగుండేది. దీపక్ ఫొటోగ్రఫీ బాగుంది. మేఘాలయ వంటి లొకేషన్స్ ను తెరపై ఆవిష్కరించిన తీరు గొప్పగా ఉంది. జో కోస్టా బాణీలు .. నేపథ్య సంగీతం ఫరవాలేదు. పాటలకి సంబందించినంత వరకూ సాహిత్యాన్ని గురించి గానీ పాడించడం గురించిగాని ఎంతమాత్రం పట్టించుకోలేదనే విషయం అర్థమవుతుంది.




# చిరంజీవికి పెళ్లికార్డు అందించిన బండ్ల గణేశ్- ఫొటోలు ఇవిగో!

ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ తన కుమార్తె జనని వివాహ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి దంప తులను సాదరంగా ఆహ్వానించారు. శనివారం చిరంజీవి నివాసానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన బండ్ల గణేశ్, ఆగస్టు 16న జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కోరుతూ చిరం జీవి, సురేఖ దంపతులకు వివాహ పత్రికను అంద జేశారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా హర్షం వ్యక్తం చేస్తూ ఒక పోస్ట్ చేశారు. “నేను చిత్ర పరిశ్రమలోకి రావడానికి స్ఫూర్తినిచ్చిన అన్నయ్య చిరంజీవి గారి ఆశీస్సులు లభించడం ఎంతో ఆనందంగా ఉంది” అని పేర్కొన్నారు. చిరంజీవితో దిగిన ఫొటోలను పంచు కుంటూ అనే హ్యాష్ ట్యాగ్‌ను జతచేశారు. ప్రస్తు తం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ంది. బండ్ల గణేశ్ కుమార్తె జనని వివాహం, పశ్చి మ గోదావరి జిల్లాకు చెందిన సూర్యతేజ చిలుకూ రితో జరగనుంది. ఆగస్టు 16న ఉదయం 11:58 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో ఈ పరిణయ మహో త్సవం అత్యంత వైభవంగా నిర్వహించ`నున్నారు. ఇప్పటికే మే నెలలో జరిగిన నిశ్చితార్థం, పసుపు కుంకుమ కార్యక్రమాలకు చిరంజీవి,సహా పలు వురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449